# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

పత్రికా ప్రకటన. తేదీ.09-07-2025.

## రోడ్డు ప్రమాధాల నివారణయే లక్ష్యంగా స్పీడ్ బ్రేకర్లు మరియు జీబ్రా క్రాసింగ్ లైన్లను ఏర్పాటు

**సత్యం గారి హోటల్ సమీపంలోని హైవే పై స్పీడ్ బ్రేకర్లు మరియు జీబ్రా క్రాసింగ్ లైన్లను ఏర్పాటు చేసిన ఎన్.టి.ఆర్. జిల్లా ట్రాఫిక్ పోలీసులు.**

విజయవాడ నగరంలో రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారు, హైవే ఆధారిటీ, రవాణా శాఖ అధికారులతో కలిసి రోడ్ల మీద బ్యారికెట్లను ఏర్పాటు చేయడం, రేడియం స్టిక్కర్స్ లను అంటించడం, స్పీడ్ బ్రేకర్లను మొదలైన పలు రకాలైన నివారణ చర్యలు చేపట్టడం జరిగింది.

ఈ నేపధ్యంలో నగర పోలీస్ కమీషనర్ శ్రీ ఎస్.వి.రాజ శేఖర బాబు ఐ.పి.ఎస్.గారి ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఏ.డి.సి.పి. శ్రీ ప్రసన్న కుమార్ గారి ఆధ్వర్యంలో స్టేట్ హైవే ఆధారిటీ అధికారులు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ శ్రీ బాల మురళి కృష్ణ గారు వారి సిబ్బంది తో కలిసి ఈ రోజు కృష్ణ లంక పోలీస్ స్టేషన్ పరిధిలోని సత్యం గారి హోటల్ సెంటర్ సమీపంలో హైవే రోడ్డు పై స్పీడ్ బ్రేకర్లను, ట్రాన్స్వర్ బార్ మార్కింగ్ లను ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.....

రోడ్డు ప్రమాదంలో గాయపడేది ఒకరే అయినా నష్ట పోయేది మాత్రం ఒక కుటుంబమని, ఇంటిలో ఒకరిని కోల్పోయిన పరిస్థితి ఏ ఒక్కరికి రాకూడదన్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించడంలో పోలీసులు నిరంతరం శ్రమిస్తూనే ఉన్నారన్నారు. ప్రతి ఒక్కరిని సురక్షితంగా ఉంచాలన్నదే తమ విధిగా భావిస్తున్నామన్నారు. ప్రమాదకరంగా ఉన్న ఈ మలుపులో హైవేపై రెండు వైపులా స్పీడ్ బ్రేకర్లు, ట్రాన్స్వర్స్ బార్ మార్కింగ్‌లు ఏర్పాటు చేశామన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ఎవరికి వారే తమ బాధ్యత వాహనాలను నడపాలని సూచించారు.

★ ★ ★